بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 14.06.2024 (Telugu)**

# బనూ నజీర్ యుద్ధ సంఘటనలు, పరిస్థితుతుల ప్రస్తావన
# పాకిస్తానీ అహ్మదీయుల కొరకు దుఆల పిలుపు

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 14.06. 2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰہِ رَبِّ الۡعٰلَمِیۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ مٰلِکِ یَوۡمِ الدِّیۡنِ۔ اِیَّاکَ نَعۡبُدُ وَاِیَّاکَ نَسۡتَعِیۡنُ۔ اِہۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ۔ صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ ۬ۙ غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ وَلَا الضَّآلِّیۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

నేడు బనూ నజీర్ యుద్ధం గురించి కొన్ని విషయాలను ప్రస్తావింతును. బనూ నజీర్ తెగ మదీనాలోని యూదుల ఒక వంశం. ఖైబర్ యూదుల ఒక తెగ అని మరికొందరు చరిత్రకారులు వ్రాశారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర మదీనాకు వలస వచ్చినప్పుడు బనూ నజీర్ తెగకు నాయకునిగా హుయ్యి బిన్ అఖ్తబ్ ఉండెను. ఉమ్ముల్ మోమినీన్ హజ్రత్ సఫియ్య (రజి) ఇతని కుమార్తె. హుయ్యి బిన్ అఖ్తబ్ వంశం హజ్రత్ మూసా (అ) సోదరుడు హజ్రత్ హారూన్ (అ)తో కలుస్తుందని వ్రాయబడెను. ఇదే విధంగా హుయ్యి బిన్ అఖ్తబ్ వంశంలోని చాలా మంది ప్రవక్తలుగా సత్కరించబడిరి. ఈ విషయం వల్లనే అతడు చాలా గర్వితుడిగా మారెను. అతడిట్లు వ్యాఖ్యానించేవాడు. ఇహలోకంలో కూడ అల్లాహ్ తఆలా మాపై దయామయుడిగా ఉన్నాడు. పరలోకంలో కూడ అతడు మమ్ములను కరుణిస్తాడు. పాపముల వలన అతడు మమ్ములను కేవలం కొద్ది రోజులు మాత్రమే శిక్షించును. చివరికి స్వర్గమే మా నివాసమగును. ఇదే వంశ గర్వం వలన హుయ్యి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సందేశాలను తోసిపుచ్చేవాడు. బనూ నజీర్ తెగ మస్జిద్ ఖుబా నుండి అర కలోమీటర్ దూరంలో ఉండెను.

బనూ నజీర్ యుద్ధం హిజ్రీ నాలుగవ సం॥ రబీఉల్ అవ్వల్ నెలలో జరిగినది. మరో కథనం ప్రకారం ఉహద్ యుద్ధం కంటే ముందు సంభవించినది. బనూ నజీర్ యుద్ధ కారణాలు ఇట్లు వ్రాయబడెను. మక్కా ఖురైష్‌లు బదర్ యుద్ధం కంటే ముందు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ మరియు ఔస్, ఖజ్రజ్ అన్యారాధకులకు ఇట్లు వ్రాసిరి. మా సహచరుడైన ముహమ్మద్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మీరు ఆశ్రయమిచ్చారు. మీరు అతనితో యుద్ధం చేయండి లేదా తమ నగరం నుండి బహిష్కరించండి లేదా ప్రమాణం చేసి చెప్తున్నాము. మేము మొత్తం అరబ్బులను వెంట బెట్టుకొని మీపై దాడి చేస్తాము. ఉబై బిన్ సలూల్ మరియు ఇతర అన్యారాధకులకు ఈ ఉత్తరం లభించినప్పుడు వారు పరస్పరం

మాట్లాడుకొని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధం చేయుటకు గట్టిగా నిర్ణయించుకొనిరి. ఈ విషయం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల ఒక బృందంతో కలిసి వారితో భేటి అయి, వారికిట్లు సూచించిరి. మీరు మీ సోదరులు, కుమారులతో యుద్ధం చేయుటకు ఈ ఉత్తరం మిమ్ములను మోసం చేయకూడదు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ సూచన వారికి అర్థమైనందున వారు తమ సంకల్పంను విరమించుకొనిరి. ఖురైష్‌లు బద్‌ర్ యుద్ధం తర్వాత కూడ యూదులకు ఒక ఉత్తరం ఇట్లు వ్రాసిరి. మీ దగ్గర ఆయుధాలున్నాయి, మీరు కోటలకు యజమానులు. కావున మీరు మా సహచరునితో యుద్ధం చేయండి లేనిచో మేము మీపై దాడి చేస్తాము. ఈ ఉత్తరం యూదులకు అందినప్పుడు బనూ నజీర్ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధం చేయుటకు ఏకీభవించిరి. ఇందుకు బనూ నజీర్ వారి స.అ.స.కు ఇట్లు సందేశం పంపిరి. మీరు మీ 30 మంది సహచరులను తీసుకొని రండి. మాతో కూడ మా 30 మంది విద్యావంతులుంటారు. మా విద్యావంతులు మిమ్ములను ధృవీకరించి మిమ్ములను విశ్వసించినచో మేము కూడ మిమ్ములను విశ్వసిస్తాము. కావున మరుసటి రోజు వారు స.అ.స. 30 మందిని తీసుకొని బయలు దేరిరి. 30 మంది యూద పండితులు కూడ వారి స.అ.స. వద్దకు చేరుకొనిరి.

యూదులు ఒక మైదానంనకు చేరుకున్నప్పుడు వారు పరస్పరం ఇట్లు సంభాషించుకొనిరి. వారి స.అ.స. వెంట 30 మంది ఉండగా మీరు వారిపై ఎలా దాడి చేస్తారు. అనంతరం యూదులు మరల పరస్పరం చర్చించుకొని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇట్లు సందేశం పంపిరి. మీరు ముగ్గురు వ్యక్తులతో కలిసి రాగలరు. మేము కూడ ముగ్గురు పండితులను తీసుకొని వస్తాము. కనుక మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముగ్గురు అనుచరులతో కలసి బయలు దేరిరి. యూదుల ముగ్గురు పండితుల దగ్గర పెద్ద కత్తి ఉండెను. కాని యూదులలోని ఒక సత్యస్వభావికురాలైన వృద్ధురాలు ఈ మొత్తం ప్రణాళిక గురించి ఒక అన్సారీ అనుచరునికి సమాచారం అందించెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ కుట్ర గురించి తెలియగా వారు స.అ.స. తమ అనుచరులతో కలిసి యూదుల కోటల వైపు బయలు దేరి, వారిని చుట్టుముట్టిరి. ఇప్పుడు బయటపడిన పరిస్థితుల వలన మీరు క్రొత్తగా నాతో ఒప్పందం కుదుర్చుకొంటూ భవిష్యత్తులో వాగ్దాన భంగం, తిరుగుబాటు చేయరని నాకు నమ్మకం కలిగించనంత వరకు నేను మదీనాలో నివాసముండుటకు మీకు అనుమతి ఇవ్వలేను. కాని యూదులు ఒప్పందం కుదుర్చుకొనుటకు స్పష్టంగా నిరాకరించిరి. కావున ఇలా యుద్ధం మొదలైనది.

ఈ యుద్ధ కారణాలను తెలుపుతు హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. అమర్ బిన్ ఉమయ్యహ్ జమ్రీని అవిశ్వాసులు బంధించి, తర్వాత విడిచి పెట్టిరి. వారు తిరిగి వస్తున్నప్పుడు వారికి బనూ ఆమిర్ తెగస్తులైన ఇద్దరు వ్యక్తులు కలిసిరి. ఆ తెగస్తులు వారి స.అ.స.తో ఒప్పందం

కుదుర్చుకొనిరి. ఈ ఒప్పందం గురించి అమర్‌కు తెలియదు. కావున వారు అవకాశం లభించగానే బీరె మఊనా అమరుల ప్రతీకారంగా ఆ ఇద్దరిని హత్య చేసిరి. ఈ విషయం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగానే వారు స.అ.స. తీవ్ర అసంతృప్తిని వ్యక్తపరచి, ఆయా హతుల నష్టపరిహారం వారి కుటుంబ సభ్యులకు పంపించిరి.

బనూ ఆమిర్ ప్రజలు బనూ నజీర్‌కు మిత్రపక్షంగా ఉండిరి. బనూ నజీర్ ముస్లింలకు మిత్రపక్షంగా ఉండిరి. కావున ఒప్పందం ప్రకారం ఈ హత్య నష్ట పరిహారం చెల్లించుటకు కొంత భాగం బనూ నజీర్ కూడ చెల్లించవలసి ఉండెను. అందుకే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ కొందరు అనుచరులను తీసుకొని బనూ నజీర్ నివాసాల వద్దకు చేరుకొని, హత్యకు నష్ట పరిహార భాగమును అడిగిరి. శనివారం రోజున వారు స.అ.స. ఈ హత్య నష్ట పరిహారం అడుగుటకు బనూ నజీర్ తెగ వద్దకు వెళ్లిరి. వారి స.అ.స. వెంట వెళ్లిన అనుచరుల సంఖ్య పది కంటే తక్కువే ఉండెనని ప్రస్తావించ బడెను. హత్య నష్ట పరిహారం గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యూదులతో చర్చించి నప్పుడు వారిట్లనిరి. సరే సరే! ఓ అబుల్ ఖాసిమ్ మొదట మీరు భోజనం చేయండి. తర్వాత మీ విషయం గురించి చర్చించుకుందాం. పైపైగా యూదులు ఎంతో ఆదరంగా స్వాగించారు. కాని లోలోపల మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయుటకు పరస్పరం చర్చించుకొనసాగిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయా యూదుల గృహాలలోని ఒకరిలింటి నీడన కూర్చొని ఉండిరి. ఇంటి పై నుండి ఒక పెద్ద బండ రాయిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై పడవేయాలని యూదులు నిర్ణయించుకొనిరి.

మిగతా వివరాలు తర్వాత ప్రస్తావింతునని తెలుపుతు పాకిస్తాన్‌లోని అహ్మదీయుల కొరకు దుఆల పిలుపునిస్తు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

పాకిస్తాన్‌లోని అహ్మదీయులను ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అల్లాహ్ తఆలా త్వరగా వారికి ఈ క్రూరుల నుండి మోక్షం కలిగించుగాక! అక్కడ కూడ మన పరిస్థితులు చక్కబడుగాక! చిన్న చిన్న విషయాలకే వాజ్యములు మోపి ఇబ్బందికి గురి చేస్తున్నారు.

(1) గౌ॥ గులాం సర్వర్ గారు అమరులు తండ్రి గౌ॥ బషీర్ అహ్మద్ గారు ఆఫ్ సాదుల్లాహ్‌పూర్ మండీ మహాఉద్దీన్. అహ్మదియ్య జమాఅత్ ఒక శత్రువు జూన్ 8న వీరిని షహీద్ చేసెను. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజిఊన్. మృతులు వసియ్యత్ వ్యవస్థ సభ్యులు, ఐదు పూట నమాజ్‌లు చదివేవారు, నఫిల్ ఉపవాసాలు, పవిత్ర ఖుర్ఆన్ పఠన అలవాటు కలిగి ఉండిరి, దురూద్ షరీఫ్ అధికంగా చదువుతారు, జమాఅత్ పుస్తకాలను పఠిస్తారు, ప్రతి రోజు దానధర్మాలు చేసేవారు, అతి రహస్యంగా పేదలకు సహాయం చేసేవారు. మృతులు ప్రచార ఔత్సాహికులుగా ఉండిరి. అనేక సత్యవంతులు వారి ద్వారా జమాఅత్‌లో ప్రవేశించారు. గతంలో కలిమా ఉద్యమ కాలంలో ఇతర సభ్యులతో కలిసి మూడు,

నాలుగు రోజులు దైవ మార్గంలో ఖైదీగా ఉండే అనుగ్రహం కలిగి ఉండిరి. మృతునిలో విధేయత భావం అద్భుతంగా ఉండెను. మృతుని జ్ఞాపకార్థం భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు.

(2) గౌ॥ రాహత్ అహ్మద్ బాజ్వ అమరులు తండ్రి గౌ॥ ముష్తాఖ్ అహ్మద్ బాజ్వ గారు ఆఫ్ సాదుల్లాహ్ పూర్ మండీ బహాఉద్దీన్. వారిని కూడ అహ్మదియ్య జమాఅత్ అదే శత్రువు షహీద్ చేసెను. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజిఊన్. మృతునికి ఖిలాఫత్ పట్ల అమిత అభిమానముండెను. వారు అతిథి మర్యాదలు చేసేవారు, హాస్య స్వభావికులు, ప్రతి ఒక్కరితో అనురాగంతో వ్యవహరించేవారు, జమాఅత్ కార్యక్రమాలలో ముందుండేవారు, దుఆలు చేసేవారు. మృతుని జ్ఞాపకార్థం తల్లిదండ్రులతో పాటు భార్య, 4 సంవత్సరాలు, ఒకటిన్నర సంవత్సరాల వయసు గల ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

(3) గౌ॥ మలిక్ ముజఫ్ఫర్ ఖాన్ జోయియ గారు. వీరు గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజిఊన్. అల్లాహ్ తఆలా కృపానుసారం మృతులు వసియ్యత్ వ్యవస్థలో చేరారు. వారి కుమారుడు గౌ॥ ముహమ్మద్ ముతీఉల్లాహ్ జోయియ గారు మురబ్బి సిల్సిలగా ప్రస్తుతం హువాయిలో సేవలందిస్తున్నారు. కావున వారు తండ్రి మరణం, అంత్యక్రియ ప్రార్థనలో పాల్గొనలేక పోయారు. మృతులు పుణ్యాత్ములు, నిష్టాపరులు, పేదల పెన్నిధి, తహజ్జుద్ చదివేవారు, ఐదు పూటల నమాజ్‌కు కట్టుబడి ఉండిరి, జమాఅత్ పదవిదారులను గౌరవించేవారు, పవిత్ర ఖుర్‌ఆన్‌ను అనువాదంతో సహా పఠించేవారు. ఎంతో వినమ్రులైన మనస్కులు. 2005వ సం॥లో విసయ్యత్‌కు పిలుపు ఇచ్చినప్పుడు వారు అంతకుముందే వసియ్యత్ చేసి ఉండిరి. కావున పదవ వంతును మూడవ వంతుగా మార్చిరి. ఇలాగైనా నేను అనుసరించనట్లుగునని భావించిరి. మనకు గుర్తు చేసే అవకాశం ఆర్థిక కార్యదర్శికి ఇవ్వకుండా సభ్యులు ముందుగానే చెల్లించినదే ధన త్యాగమనబడునని తమ పిల్లలకు హితవు పలికేవారు. మృతులందరి క్షమాపణ, స్థాయి అంతస్థుల పెరుగుదలకు హుజూరె అన్వర్ దుఆ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ـ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ـ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ـ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ـ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِى الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ـ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ـ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ـ

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*